


# నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

26 సోమవారం అక్టోబర్ 2026 పేజీలు: 3


## ఎమ్మెల్సీ ఓట్ల నమోదును విస్తృతంగా చేపట్టాలి



**కోదాడ - అక్టోబర్ 25 (సత్యనిష్ఠ)** కోదాడ నియోజకవర్గం పరిధిలోని నడిగూడెం మండలంలో ప్రతి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు ముఖ్య నాయకులకు గ్రామ శాఖ అధ్యక్షులకు అన్ని గ్రామాల సర్పంచులకు మాజీ ప్రజా ప్రతి నిధులకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అందరికి ప్రత్యేక సమాచారం, మీ గ్రామాలలో ఎమ్మెల్సీ ఓటు కోసం అర్హత ఉన్న మన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల తోపు మన పార్టీ సానుభూతి పరులతో ప్రతి ఒక్కరితో నమోదు చేయించగలరు. లాస్ట్ డేట్ నవంబర్ 6 తారీకు కావున దయచేసి అందరూ తమ పనిగా భావించి పార్టీ కోసం, పార్టీ అభ్యర్థి గెలుపు కోసం మీ వంతు సహకారం చేయ వలసిందిగా మండల కాంగ్రెస్ పార్టీ తరపున మీకు విన్న వించుకుంటున్నను, దయచేసి ప్రతి ఒక్కరు మీ గ్రామంలోని ఓటు నమోదు చేసుకొని వాళ్ళతో మాట్లాడి నమోదు చేయించగలరని కోరుతున్నాను.

## రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డిని కలిసిన ప్రభుత్వ విప్ వేముల వీరేశం



**నకిరేకల్, అక్టోబర్ 25 (సత్యనిష్ఠ):** తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డిని హైదరాబాద్ లోని ఆయన నివాసంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కలిశారు.రాష్ట్ర రాజకీయ పరిస్థితులతో పాటు నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధి పనులపై చర్చించారు. నకిరేకల్ లో చేపడుతున్న అభివృద్ధి పనులు, ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులకు సంబంధించిన అంశాలను ఎమ్మెల్యే వీరేశం ఆయన దృష్టికి తీసుకెళ్లారు.దీనిపై స్పందించిన వేం నరేందర్ రెడ్డి నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## సూర్యాపేట మీదుగానే బుల్లెట్ ట్రైన్ మార్గాన్ని కొనసాగించాలి

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారుడు వేం నరేందర్ రెడ్డిని కలిసి వినతిపత్రం
- బుల్లెట్ రైలు సాధన పోరాట కమిటీ నాయకులు

**హైదరాబాద్ (సత్యనిష్ఠ స్టేట్ బ్యూరో-గౌస్):** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారుడు వేం నరేందర్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించిన బుల్లెట్ రైలు సాధన పోరాట కమిటీ నాయకులు. సూర్యాపేట. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బుల్లెట్ రైలు మార్గాన్ని మొదటి సర్వే ప్రకారము జాతీయ రహదారి సమాంతరంగా సూర్యాపేట మీదుగాని కొనసాగించాలని కోరుతూ సూర్యాపేట బుల్లెట్ ట్రైన్ సాధన పోరాట కమిటీ నాయకులు రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు ప్రభుత్వ ప్రధాన సలహాదారులు వేయం నరేందర్ రెడ్డి గారితో ఆయన నివాసంలో సమావేశమై వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా నాయకులు బుల్లెట్ ట్రైన్ కారిడార్ అలైన్మెంట్ మారుస్తూ రాష్ట్ర క్యాబినెట్ చేసిన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని వారిని కోరారు రాష్ట్ర విభజన చట్టంలో హైదరాబాదు నుండి విజయవాడ స్పీడ్ రైల్ కారిడార్ హామీ ఉన్నదని దానికి అనుగుణంగా బుల్లెట్ ట్రైన్ కారిడార్ ను



ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. సర్వేలన్నీ కేంద్ర ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టిలో ఉన్నాయని ఇంకా ఏది ఫైనల్ కాలేదని సూర్యాపేట ప్రాంత ప్రజల అభిప్రాయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సమావేశం లో బుల్లెట్ ట్రైన్ మరియు రైల్వే కారిడార్ సాధన పోరాట కమిటీ కన్వీనర్ ఆరుట్ల జానకి రామ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు పటేల్ రమేష్ రెడ్డి,పెద్దిరెడ్డి రాజా, తండు శ్రీనివాస్ యాదవ్, కమిటీ నాయకులు ధర్మార్జున్, రమణాచారి, దేవిద్ కుమార్,చ లమల నరసింహ, బూర వెంకటేశ్వర్లు, దారావత్ వెంకన్న వెలుగు వనిత, భూపతి రాములు, అనంతుల మధు, ఎర్ర అఖిల్,పెద్దిరెడ్డి కళ్యాణ్ నేరెళ్ల మధు తదితరులు పాల్గొన్నారు.

## పి.ఎ.పల్లి మండలానికి చెందిన పలువురు మాజీ ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక

**పి.ఎ.పల్లి, అక్టోబర్ 26 (సత్యనిష్ఠ):** పెద్ద అడిశర్లపల్లి మండలంలోని అంగడిపేట గ్రామ పంచాయతీలో గల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నేనావత్ తండా, పోతిరెడ్డిపల్లి గ్రామాలకు చెందిన యువకులు, పలువురు భారీగా దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా రవీంద్ర కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు పూర్తవుతున్నా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. రైతులు,



నిరుద్యోగులు, మహిళలు అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం అనేక ప్రాంతాల్లో గంటల తరబడి విద్యుత్ కోతలు కొనసాగుతున్నాయని విమర్శించారు. తమ ప్రభుత్వ హయాంలో 24 గంటల పాటు నాణ్యమైన కరెంటు ఇచ్చామని గుర్తు చేశారు. రానున్న కాలంలో ఈ ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారత జట్టుకు ఎంపికైన ఆకుల అక్షితకు అభినందనలు

**మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్**



**చింతపల్లి, అక్టోబర్ 25 (సత్యనిష్ఠ):** చింతపల్లి మండలం చాకలి శేరిపల్లి గ్రామానికి చెందిన ఆకుల అక్షిత జాతీయ స్థాయి త్రోబాల్ పోటీల్లో స్వర్ణ పతకం సాధించి తెలంగాణకు గర్వకారణంగా నిలిచిందని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం తమిళనాడులోని కోయంబత్తూరులో జరిగిన జాతీయ స్థాయి త్రోబాల్ పోటీల్లో తెలంగాణ జట్టు తరఫున పాల్గొని అక్షిత అద్భుత ప్రతిభ కనబరిచింది. జాతీయ స్థాయిలో సత్తా చాటిన అక్షిత తాజాగా భారత జట్టుకు ఎంపికైంది. నవంబర్ 19 నుంచి 23 వరకు శ్రీలంకలో జరగనున్న ఆసియాన్ త్రోబాల్ ఛాంపియన్‌షిప్‌లో భారత తరఫున ప్రాతినిధ్యం వహించనుందని తెలిపారు. ఈ సందర్భంగా అక్షితను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాచర్ల శ్రీశైలం, ఉప సర్పంచ్ పగడాల వెంకటయ్య, అక్షిత తండ్రి ఆకుల జగతయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్



**దేవరకొండ -అక్టోబర్ 25 (సత్యనిష్ఠ):** కొప్పుల పరమేశ్వరి-జంగయ్య దంపతుల చిన్నారులు వర్షిత, అదితి, రోహన్ కృష్ణల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం సందర్భంగా నిర్వహించిన శుభకార్యంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని పవిత్ర కన్వెన్షన్ హాల్‌లో ఆదివారం కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో ఈ వేడుక ఆనందోత్సాహాల నడుమ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జటావత్ హరి నాయక్, కొండూరు పవన్ కుమార్, మునుకుంట్ల శేఖర్, నేనావత్ వసంత్ నాయక్, నేనావత్ జవహర్ లాల్, గౌని జంగయ్య, దుబ్బాకుల మదర్, కొప్పుల అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఓట్ల ఎన్రోల్మెంట్ కై ప్రచారం



**కోదాడ - అక్టోబర్ 25 (సత్యనిష్ఠ)** కోదాడ నియోజక వర్గ పరిధిలోని నడిగూడెం మండలంలో వల్లాపురం, సిరిపురం, కోడిపుంజుల గూడెం, రామచంద్రపురం గ్రామాలలో ఎమ్మెల్సీ ఓట్ల ఎన్రోల్మెంట్ కై మండల పార్టీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించడ మైనది. మండల పార్టీ అధ్యక్షులు పల్లా నర్సిరెడ్డి మాట్లాడుతూ గ్రాడ్యుయేషన్ పూర్తయిన ప్రతి ఒక్కరిని ఎన్రోల్మెంట్ చేపించాలని టిఆర్ఎస్ గ్రామ కోఆర్డినేటర్లకు తెలియజేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు యువతకు ఉద్యోగులకు అనేక హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీని అమలు చేయకుండా మోసం చేసిందని ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలంటే టిఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డిని గెలిపించి ప్రభుత్వ వ్యతిరేకతను తెలియ జేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ సభ్యులు అనంతుల ఆంజనేయులు, గార్లపాటి శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ వట్టికూటి చంద్రయ్య, కోఆర్డినేటర్లు నూక పొంగు ఈదయ్య, ఉపేందర్ రెడ్డి, ఎలగొండ నాగేశ్వర రావు, కొత్తపల్లి అజయ్, నాగేందర్, నారాయణరెడ్డి, వెంకట్రామిరెడ్డి, లింగయ్య, జోగయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# డిండి ప్రాజెక్టుకు 0.5 టీఎంసీల కేటాయింపు హర్షణీయం

- **చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**




**నల్గొండ, అక్టోబర్ 25 (సత్య నిష్ఠ):** డిండి ఎత్తిపోతల ప్రాజెక్టుకు 0.5 టీఎంసీల నీటిని కేటాయిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం హర్షణీయమని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. శనివారం నల్గొండలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. డిండి ప్రాజెక్టును రద్దు చేయాలన్న మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ వ్యాఖ్యలు సరికావని, జాతీయ పార్టీ నేతగా ప్రాంతీయ విభేదాలకు బదులు పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. డిండి ప్రాజెక్టు కేవలం సాగునీటి ప్రాజెక్టు కాదని, ఫ్లోరైడ్ బాధిత దేవరకొండ, మునుగోడు ప్రాంతాలకు సురక్షిత తాగునీరు అందించే కీలక ప్రాజెక్టు అని పేర్కొన్నారు. కృష్ణా బేసిన్ లోని ఎస్ఎల్బీసీ, ఉదయసముద్రం, డిండి, దేవాదుల వంటి పెండింగ్ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని, నల్గొండ, మహబూబ్ నగర్ రైతుల మధ్య నీటి వివాదాలు మంచిది కాదని, రాజకీయాలకు అతీతంగా రైతు ప్రయోజనాల కోసం అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.

# ముందస్తు గుర్తింపుతో క్యాన్సర్‌కు అడ్డుకట్ట

- **ప్రాథమిక దశలో గుర్తిస్తే ప్రాణనష్టం నివారించవచ్చు**
- **డా. రాజేశ్వరి ప్రవీణ్**




**నల్గొండ, అక్టోబర్ 25 (సత్య నిష్ఠ):** క్యాన్సర్‌ను ప్రాథమిక దశలో గుర్తించడం ద్వారా ప్రాణనష్టాన్ని నివారించడంతోపాటు మెరుగైన చికిత్స అందించవచ్చని ప్రముఖ గైనకాలజిస్ట్, రాజేశ్వరి హాస్పిటల్ అధినేత్రి డాక్టర్ రాజేశ్వరి ప్రవీణ్ అన్నారు. ఆదివారం నల్గొండ పట్టణంలోని డాక్టర్స్ కాలనీలో రాజేశ్వరి హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా క్యాన్సర్, గుండె వ్యాధుల నిర్ధారణ శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ముఖ్యంగా రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్లపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. వైద్యుల సూచనల మేరకు తగిన వయసులో క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవడం ద్వారా వ్యాధులను ముందుగానే గుర్తించవచ్చన్నారు. ముందస్తు నిర్ధారణతో చికిత్స ఫలితాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. సేవా కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ శిబిరంలో రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్, పాప్ స్మియర్ పరీక్షతోపాటు బీపీ, షుగర్, థైరాయిడ్, ఈసీజీ, 2డీ ఎకో పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. కన్సల్టెంట్ బ్రెస్ట్ సర్జన్ డాక్టర్ శ్రుతి నీలా పాల్గొని మహిళల కు క్యాన్సర్‌పై అవగాహన కల్పించడంతో పాటు పరీక్షలు నిర్వహించారు. నల్గొండ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన 200 మందికి పైగా మహిళలు శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, అతిథులు ఎన్ఏఎల్ఓజీఎస్ అధ్యక్షురాలు డాక్టర్ వసంతకుమారి, డా. ప్రవీణ్ కుమార్, గోవర్ధన్ నీలా,లయన్స్ క్లబ్ డైమండ్ క్లబ్ ప్రెసిడెంట్-మోహన్ రెడ్డి, సభ్యులు పురుషోత్తం రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, అంజి రెడ్డి, కరుణాకర్ రెడ్డి, గోవర్ధన్, బీర మోహన్ రెడ్డి, కక్కిరేని శ్రీనివాస్,సామ సంజీవ రెడ్డి, హన్ను భాయ్,కె.వి. ప్రసాద్, అశోక్ రెడ్డి, హాస్పటల్ సిబ్బంది రమేష్, హరినాథ్, స్వప్న, ఉష, విజయ, గౌతమ్, దివ్య తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన మిత్రుని కుటుంబానికి పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయం

**నల్లగొండ, అక్టోబర్ 25 (సత్య నిష్ఠ):** మరణించిన మిత్రుని కుటుంబానికి చర్లపల్లి డీవీఎం స్కూల్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆర్థిక సహాయం అందజేశారు. డీవీఎం స్కూల్లో పదో తరగతి వరకు చదివిన రావుల వెంకన్న ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు అతని కుటుంబానికి రూ. 40 వేల నగదు, బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తమతో చదివిన ఏ మిత్రునికైనా కష్టం వస్తే ఆదుకుంటామని, వెంకన్న మృతి దురదృష్టకరమని అన్నారు. అతని ఇద్దరు కుమారులు ఒకరు ఇంటర్మీడియట్, మరొకరు 9వ తరగతి చదువుతున్నారని, వారి చదువుకు భవిష్యత్తులో కూడా సహాయం చేస్తామని



తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు ఎండీ సయ్యద్, పూర్వ విద్యార్థులు కదారి శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, శ్రీకాంత్, యాదయ్య, నాగరాజు, నరసింహ, వెంకటేష్, సైదులు, బి.వెంకన్న, యాదగిరి, రామ్ రెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.